# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 301 | వరంగల్ | ఆదివారం, 06 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02




అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు నమోదు చేయాలి 2



# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పేదలకే ఇవ్వాలి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విజ్ఞప్తి

**జనగామ, పాలకుర్తి వాణి :**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన నిరుపేదలను గుర్తించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.పాలకుర్తి,కొడకండ్ల,దేవరుప్పుల మండలాల పేదలను గుర్తించి పారదర్శకంగా డ్రా పద్ధతిలో ఇళ్లను కేటాయించాలని,కాంగ్రెస్ కార్యకర్తలకు అనుకూలంగా కేటాయింపులు చేయకూడదని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వినతి పత్రం సమర్పించారు. నిరుపేదలకు న్యాయం చేయకపోతే వేలాది మందితో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని,పేదల ఇళ్ల విషయంలో రాజకీయం వద్దని,అర్హులైన ప్రతి నిరుపేదకు న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,దేవరుప్పుల మండల బిఆర్ఎస్ అధ్యక్షకార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి,మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్,తదితరులు పాల్గొన్నారు.

# సుధా టెక్నో స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవం

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుధా టెక్నో స్కూల్‌లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్, నీలిమతో పాటు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న 25 మంది ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానం చేసి, వారి సేవలను అభినందించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ అన్నారు. సమావేశంలో జోనల్ చైర్మన్ పన్నీరు సారంగపాణి, కార్యదర్శి కృపాకర్, కోశాధికారి చిదురాల మహేందర్, వర్రె వెంకన్న, బజ్జూరి వేణుగోపాల్,రాపాక రమేష్, పబ్బ సంతోష్ పాల్గొన్నారు.





WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | ఆదివారం, 06 సెప్టెంబర్ 2026



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** పాలకుర్తి మండల కేంద్రంలోని SLN ఫంక్షన్ హాల్లో పాలకుర్తి గ్రామానికి చెందిన సింగ మహేందర్ రాజు కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కామారపు సునీల్, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఆకుల నాగరాజు, మాజీ గ్రంథ పాలకుడు అల్లం మధుసూదన్ రావు, జర్నలిస్టులు గుగులోతు దేవజీ, చిట్యాల మధు,కమ్మగాని రమేష్ గౌడ్ సునీత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి యాకూబ్, గణపురం భాస్కర్, గజ్జి జనార్ధన్, బచ్చు సాగర్ రావు లు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.





# నడిరోడ్డుపై ఉపాధ్యాయ దినోత్సవం

### ఫీజు బకాయిల కోసం జనగామలో విద్యార్థుల వినూత్న నిరసన




**పాలకుర్తి వాణి, జనగామ :** రాష్ట్రంలోని బిసి విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.11,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జనగామ జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాలు వినూత్న రీతిలో నిరసన తెలియజేశాయి. విద్యార్థి ఐక్య వేదిక కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన నాయకులు, విద్యార్థులు స్థానిక చౌరస్తాను దిగ్బంధించి నడిరోడ్డుపైనే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా విద్యార్థి ఐక్య వేదిక కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ.. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ శాఖ నిర్వహణలో పూర్తి విఫలమయ్యారని విమర్శించారు. గత ఆరేళ్లుగా ఫీజు రీయింబర్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ బకాయిలు చెల్లించలేకపోతే సీఎం విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ (TRS) నాయకుడు ఆసర్ల సుభాష్ మాట్లాడుతూ.. బకాయిలు వెంటనే విడుదల చేయకుంటే నాయకురాలు కవిత నేతృత్వంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ (SFI) జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం దిగిరాకపోతే భారీ బహిరంగ సభ నిర్వహించి ఒత్తిడి పెంచుతామన్నారు. గురువులను గౌరవించుకుంటూనే, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న ప్రభుత్వ తీరును నిరసించేందుకే రోడ్డుపై ఈ కార్యక్రమం చేపట్టామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిజివిపి (TGVP) జిల్లా ప్రధాన కార్యదర్శి కౌశిక్, బిఆర్ఎస్ నాయకుడు సురేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు నల్లా సాత్విక్ రెడ్డి, మనస నిఖిల్, సందీప్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8 ఉచిత గుండె, హార్మోన్ వ్యాధుల పరీక్షా శిబిరం

**జనగామ, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా కేంద్రంలోని ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో ఈ నెల 8 మంగళవారం ఉదయం 10 గం.లకు ఉచిత గుండె మరియు హార్మోన్ల సంబంధిత వ్యాధుల పరీక్షా శిబిరం ఒమేగా హాస్పిటల్స్ హైదరాబాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనగామ శాఖ, లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా చైర్మన్ డా. డి. లవకుమార్ రెడ్డి తెలిపారు. ఒమేగా హాస్పిటల్స్ హైదరాబాద్ కు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా. ఏ . నాగుర్, హార్మోన్ వ్యాధుల వైద్య నిపుణులు డా. జి. సుదీప్ వారి బృందం పాల్గొని పరీక్షలు నిర్వహిస్తారు. బీపీ, ఇ సి జి, 2డి ఎకో స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తారని ఒమేగా హాస్పిటల్స్ పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వయోవృద్ధులు, అవసరార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. ముందస్తు గా మీ పేరు నమోదు చేయడానికి డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్న పరశురాములు సెల్ నెంబర్ 9396723272 కు కాల్ చేసి తెలుప వచ్చునని వారు తెలిపారు.



# అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు నమోదు చేయాలి

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటును నమోదు చేయాలని పాలకుర్తి మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ లో బీఎల్ఓలకు పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కామారపు సునీల్ సూచించారు. ఈ సందర్భంగా కామారపు సునీల్ మాట్లాడుతూ.. సర్, ప్రక్రియలో భాగంగా వివిధ కారణాలతో రిజెక్ట్ అయిన దరఖాస్తుదారులు మరోసారి తమ పేర్లను నమోదు చేసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని బీఎల్ఓలకు సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రిజెక్ట్ అయిన దరఖాస్తులను మరోసారి పరిశీలించి, అర్హులైన వారి పేర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రమాదేవికి నివాళులు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** పాలకుర్తి మండల ఎంఈఓ పోతుగంటి నర్సయ్య కుమార్తె జాగిల్లాపురం రమాదేవి (38) అనారోగ్య కారణాలతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న పాలకుర్తి మేజర్ గ్రామ పంచాయతీ 2వ వార్డు సభ్యులు మామిండ్ల కవిత శోభన్ బాబు, 11వ వార్డు సభ్యులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, రమాదేవి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341